# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 26 నవంబర్ 2025







## అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతీ అమ్మవారి పంచమీతీర్థం

- శ్రీవారి కానుక కమలముల హారం, వజ్రాల అడ్డిగ
- కనులవిందుగా సిరులతల్లికి స్నపనతిరుమంజనం
- అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తులు అధికారులు, సిబ్బంది, పోలీసులు,
- శ్రీవారి సేవకులను అభినందించిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు





### పద్మపుష్కరిణిలో పవిత్రస్నానంతో భక్తుల తన్మయత్వం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం పంచమీ తీర్థం(చక్రస్నానం) అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మ పుష్కరిణిలో అసంఖ్యాకంగా పవిత్రస్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, లక్షలాది మంది భక్తుల సమూహంలో అమ్మవారి పంచమీతీర్థ మహోత్సవం వైభవోపేతంగా జరిగిందన్నారు. వేలాదిమంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడిలోని అన్ని విభాగాలు పటిష్టమైన ఏర్పాట్లు చేసి, విజయవంతంగా జరిగాయన్నారు.

వివరాలు 8లో




- -సాధారణ జబ్బులకే రూ. వేలల్లో బిల్లులు
- -ప్రైవేట్ ఆస్పత్రుల ధనదాహానికి ఆర్థికంగా చితికిపోతున్న నిరుపేదలు

### ప్రైవేట్ ఆస్పత్రులపై నిఘా లోపం

కొరవడిన వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఇరుకు సందుల్లో, బహుళ అంతస్తుల భవనాల్లో యథేచ్ఛగా ఏర్పాటు

## నాయుడుపేటలో.. ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ..

- అర్హతలేని డాక్టర్లతో ఆపరేషన్లు!
- క్లినిక్ మాటున పెద్ద ఆస్పత్రులు నిర్వహణ
- రోగుల ప్రాణాలతో చెలగాటం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్** నాయుడుపేట ప్రైవేటు హాస్పిటల్స్‌లో రోగులను పీల్చి పిప్పి చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తోన్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోవాలని సూచించినా జిల్లా అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపడుతూ మెడికల్ మాఫియాకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. నాయుడుపేట పట్టణంలో వైద్యం వ్యాపారంగా మారడంతో ఇష్టారీతిగా

మిగతా 5లో..

### ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

వివరాలు 4లో



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

### ఉత్తములకు అరుదైన గౌరవం

2లో..

సింగపూర్ పర్యటనకు ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు





# మహిళా సంఘాలకు అవగాహన




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో పేరూరు గ్రామపంచాయతీలోని మహిళా సంఘాలకు పలు అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఇంటర్నేషనల్ డే ఫర్ ద ఎలిమినేషన్ ఆఫ్ వైలెన్స్ అగెనెస్ట్ ఉమెన్ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నీరుగా డాక్టర్ పద్మావతి పాల్గొని మహిళలు ఎదుర్కొనే భౌతిక మానసిక ఆర్థిక సామాజిక హింస విషయాలను తెలియజేశారు. మహిళల భద్రత, హక్కులు, చట్టపరమైన రక్షణలు,100,181,1091 వంటి హెల్ప్‌లైన్ సదుపాయాలపై మహిళలకు సమాచారాన్ని అందించారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై జరిగే హింసను నిర్మూలించడానికి ఐక్యరాజ్య సమితి నేడు ప్రకటించిందని, ఈ రోజును అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించడానికి కారణమైన డొమినికన్ రిపబ్లిక్‌లోని మిరాబాల్ సోదరీమణులు పాత్రియా, మినర్వా, మరియా తెరేసా ఎదుర్కొన్న దారుణ అన్యాయా లను వివరించారు. మహిళ లు తమ హక్కులపై అవగా హన పెంపొందించుకుని హింసకు వ్యతిరేకంగా ధైర్యం గా ముందుకు రావాలని, మౌనం వీడి మార్పువైపు పయనించాలని, పరస్పర సహకారంతో సురక్షిత వాతావరణం ఏర్పరచుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ డి.ఆర్.డి ఏ.అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేశ్వర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు రమేష్, వాహిని, 50 మంది మహిళలు పాల్గొన్నారు.

### మారుతున్న ఆహార అలవాట్లకు తగ్గట్టు

# పంట సాగు పద్ధతి మార్చుకోవాలి

**రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ ఏవో మురళి**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లకు తగ్గట్టు సాగు పద్ధతులను మార్చుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు వ్యవసాయ శాఖ ఏవో మురళి కోరారు. మంగళవారం కొల్లడం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏవో మురళి మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రైతులకు పంట మార్పిడి అవసరమన్నారు.రైతులు పండించే పంట దిగుబడులకు విలువ పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సీఐఐ సదస్సులో ఎంఓయు కుదుర్చుకున్నట్లు గుర్తు చేశారు. అనంతరం రైతన్న మీకోసం కరపత్రాలను ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి అధికారులు ఆవిష్కరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సుందర్,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు చేస్తే కఠిన చర్యలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కోర్టు ఆవరణంలో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కృష్ణవంశీ మాట్లాడుతూ మహిళల పట్ల ఆ మర్యాదగా ప్రవర్తించిన, లైంగిక వేధింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవు అని, ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి, స్నేహభావంతో జీవించడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శివశంకర్‌నాయుడు, మల్లికార్జునరెడ్డి, వీరమోహన్‌రెడ్డి, హరినాథరెడ్డి, నూరి, విజయభాస్కర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేదనం గోష్టిలో సంస్కృత వర్సిటీ వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఢిల్లీలోని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత వర్సిటీలో మంగళవారం నిర్వహించిన వేద సంగోష్టి కార్యక్రమానికి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి హాజరయ్యారు. శ్రీశృంగేరి శారదా పీఠం, జగద్గురు శంకరాచార్య మూల మహాసంస్థానం కనిష్ట పీఠాధిపతులు విధుశేఖర భారతి మహాస్వామీజీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు పాల్గొన్నారు. శాస్త్ర పరిరక్షణ, సనాతన ధర్మ సంరక్షణ జగద్గురు శ్రీ శృంగేరి శారదా పీఠం ద్వారా జరుగుతుందని, జగద్గురు శంకరాచార్యుల మహాస్థాన కనిష్ట పీఠాధిపతులు పూజ్యస్వామీజీని ప్రత్యక్షంగా స్వాగతించడం మహాద్భాగ్యంగా భావిస్తున్నానని తెలియజేసారు.

## ఉత్తములకు అరుదైన గౌరవం

**సింగపూర్ పర్యటనకు ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం లభించింది. జిల్లా విద్యాశాఖ ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు ఉపాధ్యాయులను సింగపూర్ పర్యటనకు ఎంపిక చేసింది. ఇందులో భాగంగా ఈ మేరకు శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జడ్పీహెచ్ఎస్ ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ ఎన్.సుబ్రమణ్యశర్మ, తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్ సెకండరీ గ్రేడ్ టీచర్ కయ్యూరు బాలసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధి జడ్పీ హెచ్ఎస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎస్.రామకృష్ణ సింగపూర్ పర్యటనకు వెళ్ళనున్నారు. ఈనెల 27 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు వీరి పర్యటన కొనసాగనుంది.

సింగపూర్లోని ప్రధాన పాఠశాలల్లో అత్యాధునిక బోధనా విధానాలు, క్లాస్ రూమ్ వాతావరణం, టెక్నాలజీ ఆధారిత బోధనా విధానాలు, బోధనేతర పద్ధతులు, కరికులం, తరగతి గదుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధం తదితర అంశాలను పరిశీలించి తదుపరి ఆయా అంశాల గురించి, రాష్ట్రంలో ఆయా విధానాలను ఎలా అమలు చేస్తున్నారు విధానంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.

# డంపింగ్ యార్డులోని చెత్త నిర్వహణ త్వరగా పూర్తి చేయండి

**ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్. మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రామాపురం డంపింగ్ యార్డులోని చెత్త నిర్వహణ గడువులోపు త్వరగా పూర్తి చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. రామాపురం వద్దనున్న లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును మంగళవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు లెగసీ వేస్ట్ ను శుభ్రం చేస్తున్నామని తెలిపారు. కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, అధికారులు కలసి త్వరగా చెత్త నిర్వహణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి దశ లో అక్టోబర్ 2వ తేదీ నాటికి 2,21,000 మెట్రిక్ టన్నుల చెత్తను నిర్వహణ చేశారని తెలిపారు. రెండవ దశలో 65000 మెట్రిక్ టన్నుల చెత్త నిర్వహణను డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువు లోపు చెత్త నిర్వహణ చేసేలా అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రమణ, చెత్త నిర్వహణ ప్లాంట్ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించండి

**ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి వచ్చిన ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ ద్వారా ప్రజలకు అవకాశం కల్పించిందని తెలిపారు. దీంతో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో రోడ్లను, ఫుట్ పాత్ లు ఆక్రమించడం జరగకుండా నిత్య పర్యవేక్షణ చేయాలని తెలిపారు. భవన నిర్మాణాలు ప్లాన్ ప్రకారం కాకుండా డీవేయేషన్ చేసి నిర్మాణాలు చేపడుతున్న వాటిని ప్రాథమిక దశలోనే అడ్డుకోవాలని తెలిపారు. అలాగే అనధికారిక ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. పెండింగ్ ఉన్న ప్రకటనల పన్నులు వసూలు చేయాలని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఏసీపీ లు మూర్తి, మధు, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువా రెడ్డి, మేనేజర్ హసీమ్, టి.పి.ఎస్. వంశి, టిపిబివో లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి సిపిఎం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** జిల్లాల పునర్విభజన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఒక నియోజకవర్గాన్ని ఒకే రెవెన్యూ డివిజన్లో ఉంచాలని ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు సత్యవేడు నియోజకవర్గం ప్రస్తుతం రెండు డివిజన్లలో ఉండడంవల్ల ప్రజలు, రాజకీయ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులకు ఉండటం వల్ల సత్యవేడు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి నియోజకవర్గం మొత్తం ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం




**పలమనేరు మేజర్ న్యూస్** అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం గురించి సమావేశంలో మాట్లాడుతున్న.... బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్.పలమనేరు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ వావిలి ఆదినారాయణ ఆదేశాలు మేరకు గంగవరం మండల వెలుగు ఆఫీస్ ముందు అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం జరుపుకున్నారు. ఈ సమావేశంలో పలమనేరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ.... మంగళవారం యొక్క ప్రత్యేకత ఏమిటంటే మహిళలపై జరుగుతున్న అత్యాచారం, లైంగిక వేధింపులు, అడుగడుగున అవమానాలు అన్నింటిని అరికడదాం అని తెలిపారు. మనకు బ్రతుకు నిచ్చే స్త్రీని గౌరవంగా బ్రతకనిద్దాం అని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కృష్ణమూర్తి, సీనియర్ అడ్వకేట్ ఆరిఫుల్లాఖాన్, వెలుగు గ్రూపు క్యాంప్ క్లర్కులు బాబు, ఆశ, వెలుగు గ్రూపు సభ్యులు,కోర్టు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# ఏం రైతన్నా బాగున్నావా మీ కోసం వచ్చాం: నెలవల

**రావులపాడు గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం**
**కేవి నాయుడు ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా కార్యక్రమం**
**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ**
**పెద్ద ఎత్తున పాల్గొన్న కూటమి నాయకులు**



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** ఏం రైతన్నా బాగున్నావా మీ కోసం వచ్చాం అంటూ సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ రైతులను ఆప్యాయంగా పలకరించారు. ఈ స్లోగన్ వింటుంటే ఆకాశవాణిలో గతంలో ఏం రామన్న దిగాలుగా ఉన్నావ్ అంటూ యాడ్ గుర్తుకు వచ్చేది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడలాంటి పనే మొదలు పెట్టింది. రైతుల కష్ట సుఖాలు తెలుసుకొని, రైతులను రాజుల్ని చేసే కసరత్తు మొదలు పెట్టింది. దీనికోసం ప్రజా ప్రతినిధులు అధికారులు ఊరురా వెళ్లి అన్నదాతలను వ్యక్తిగతంగా కలుసుకొని ఏం రైతన్నా మీ కోసం వచ్చామని చెప్పబోతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కొరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని రావులపాడు గ్రామ పంచాయతీ నందు చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడు ఆధ్వర్యంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రతి రైతు దగ్గరికి వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామీల నెరవేర్చడం కోసం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా రైతులను పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమచేసారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలం అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్,నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డినాయుడు పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్,టీడీపీ సీనియర్ నాయకులు పాపడి రాజా రెడ్డి,నాయకులు శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి చింతం మల్లికార్జున రెడ్డి,సన్నారెడ్డి వేణు రెడ్డి,అక్కరపల్లి మాధవ్ రెడ్డి,వట్టికుండల శేఖర్ నాయుడు,ఉదయ్ నాయుడు,వేలూరు హరి నాయుడు,నర్రావుల లోకేష్ నాయుడు, పాలచుర నరేంద్ర యాదవ్,మల్లు ప్రసాద్,కాంద్ర రమణయ్య ఆయా శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిరిపురం హరి



**పలమనేరు, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం (రిజి. నం. 298/2023) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిత్తూరు జిల్లా, పలమనేరు మండలం, సముద్రపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి సిరిపురం హరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ ఈ బాధ్యతకు ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.సంఘ అభివృద్ధి, పంచాయతీ కార్యదర్శుల సంక్షేమం కోసం త్రికరణ శుద్ధిగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనంద బాబు వీరి ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు.

## రైతన్నా మీకోసంలో కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు,మేజర్‌న్యూస్:** రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారాయణవనం మండలం వెళ్లిన కురపాటి శంకర్ రెడ్డి. వర్షాలు సమృద్ధిగా కురిశాయని, ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" డబ్బులు పడ్డాయని ఈ డబ్బులతో వరినాట్లకు పొలాన్ని సిద్ధం చేస్తున్నామని రైతులు చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఏ2047 పరిపాలనా వల్లే సాధ్యమని సత్యవేడు నియోజక వర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు.

# జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లలను చదివించాలి

**మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం**




**నాయుడుపేట, మేజర్ న్యూస్** సమాజంలో ఆడపిల్లల అభ్యున్నత కోసం ప్రతి ఒక్కరు బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని ఆడపిల్లలను సంరక్షించడం అందరి బాధ్యత అనిమండల విద్యాశాఖ అధికారి మునిరత్నం పేర్కొన్నారు. సిడిపిఒ ఉమామహేశ్వరిమా ఐసిడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పుదూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మునిరత్నం మాట్లాడుతూ ఆడపిల్లనురక్షిద్దాం.. బతకనిద్దాం.. చదివిద్దామని ఆడపిల్లలను ఆదిలోనే అంతం చేయకుండా కాపాడాలన్నారు. లింగ నిష్పత్తి పెంచాలని అందరితో పాటు సమాన త్వం సాధించేలా చూడాలన్నారు. మండలంలో బాలికలందరు చదువుకునేందుకు బాధ్యత తీసుకోవాలని కోరారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**ఆడపిల్లలను చదివిద్దాం: సిడిపిఒ ఉమామహేశ్వరి**

ఆడపిల్లలను చదివిస్తే.. కుటుంబమంతటికీ ప్రయోజనం చేకూరుతుందని ఆమె పేర్కొన్నారు.కుటుంబంలో మగపిల్లలతో పాటు ఆడబిడ్డలను సమానంగా చూడాలని, అన్నింటిలోనూ ప్రోత్సహించాలని తెలిపారు. నేటి మహిళలు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు అమృత అడ్వాన్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకం, శంకరనారాయణ జేమ్ డిక్షనరీ, ఈజీ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కొండ్రెడ్డి ఉమామహేశ్వరి, ఎంఈఓ బాణాల మునిరత్నం, ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలకు సత్వరమే పరిష్కారం

**చిత్తూరు రూరల్ తాసిల్దార్ కళ్యాణి**



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్.** రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని చిత్తూరు రూరల్ తాసిల్దార్ కళ్యాణి తెలిపారు. మంగళవారం నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలం అదనపు తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా చిత్తూరు రూరల్ ఆఫ్ ఏ సి తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, వాగులు, వంకలు, చెరువులకు సంబంధించిన భూములను దురాక్రమణ చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## పాఠశాల సోషల్ ఆడిట్ పై ఒక్కరోజు శిక్షణ

**పలమనేరు మేజర్ న్యూస్:** పాఠశాల పనితీరుపై మూల్యాంకనం (పాఠశాల సోషల్ ఆడిట్) ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల విద్యా వ్యవస్థ యొక్క పనితీరును అంచనా వేయడానికి మంగళవారం పలమనేరు మండలంలో స్థానిక గవర్నమెంట్ పాఠశాలలో సోషల్ ఆడిట్ పై ఎఫ్ ఎల్ ఎన్( ఫౌండేషనల్ లెటర్స్ అండ్ న్యూమరసి )పై పలమనేరు డివిజన్ కు సంబంధించిన 10 మండలాలు పలమనేరు ,బంగారు పాళ్యం, గంగవరం, పంజాని పుంగనూరు, సోమల ,సదుం బైరెడ్డిపల్లి, వీకోట, చౌడేపల్లి మండలాలలో పనిచేస్తున్న సి ఆర్ ఎం టి లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పలమనేరు మండల విద్యాశాఖ అధికారులు లీలరాణి,బాలసుందరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్, జిల్లా అసిస్టెంట్ కమ్యూనిటీ మొబైలైజర్ మధు, జి సి డి ఓ ఇంద్రాణి,డివిజనల్ రిసోర్స్ పర్సన్ లుగా జడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ పలమనేరు సి ఆర్ సి, సి ఆర్ ఎం టి,అనిల్ కుమార్, జడ్పీహెచ్‌ఎస్ నెల్లిపట్ల సి ఆర్ సి, సి ఆర్ ఎం టి వెంకటరమణ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.




# గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే డా.నెలవలతోనే సాధ్యం

**తెదేపా సీనియర్ నాయకులు కే.సురేష్ రెడ్డి**



**ఓజిలి,మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తోనే సాధ్యమనిఅభివృద్ధి, కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని తెదేపా సీనియర్ నాయకులు కె.సురేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం మండలాలు గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా ఉపాధి హామీ పనులు ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం వల్ల ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రజాదరణ పొందుతోందని ఆయన తెలియజేశారు.

## ఇసుక తరలింపు అడ్డుకున్న గ్రామస్తులు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రావులపాడు స్వర్ణముఖి నది ఏరు నుండి ఇష్టానురాజ్యాంగ ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని దీనిని వెంటనే అరికట్టాలని అదే గ్రామానికి చెందిన గుంజి మాతయ్య యాదవ్ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ లను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ రెవిన్యూ సిబ్బందితో కలిసి స్వర్ణముఖి నది వద్దకు చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు.వర్క్ ఆర్డర్ తీసుకొని ఇసుకను ట్రాక్టర్ లతో తరలిస్తున్నారని,సంబందిత అధికారులతో ఈ విషయమై విచారణ జరిపామన్నారు.

## ఐటిఐ వద్ద వీధి దీపాలు ఏర్పాటు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ ఐటిఐ వద్ద ఉన్న కాలనీలో వీధి దీపాలు లేకుండా అవస్థలు కాలనీ చెందిన వారు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు విప్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 10 విద్యుత్ స్తంభాలు మరియు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో ఆ కాలనీ చెందిన ఓ ముస్లిం సోదరులు మరియు మహిళలు ప్రభుత్వ విప్ డా. వి.ఎం థామస్ కు, వ్యక్తిగత కార్యదర్శి చంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్చార్జిగా గరికపాటి చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జిగా గరికపాటి చంద్రశేఖర్‌ను నియమిస్తున్నట్లు తెలిసింది. చంద్రశేఖర్‌కు అవకాశంవస్తుందని జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీకాళహస్తి పట్టణంలో చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి కావాలని కొంతమంది తిరుగుతున్నట్లు సమాచారం. ఇన్చార్జి కోసం ప్రయత్నం చేస్తున్నారు. జనసేన పార్టీ అధిష్టానం, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ ఆశీస్సులు గరికపాటి చంద్రశేఖర్‌కు బలంగా ఉన్నాయి. ప్రస్తుతం గరికపాటి చంద్ర శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. గత ఎనిమిది నెలలుగా జనసేన పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తున్నారు. శ్రీకాళహస్తి జనసేన ఇన్చార్జిగా ఉన్న కోటా వినుత ఓ కేసులో ఆరోపణ రావడంతో ఆమెను పార్టీ సస్పెండ్ చేయడం జరిగింది. అప్పటి నుండి అధిష్టానం జనసేన పార్టీ ఇన్చార్జిగా ఎవరిని నియమించలేదు. శ్రీకాళహస్తి జనసేన పార్టీలో చెప్పుకోదగ్గ నాయకులు లేకపోవడంతో బలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎక్కువగా ఉన్నారని భావించి గరికపాటి చంద్రశేఖర్ అయితే జనసేనపార్టీని స్థానికంగా బలోపేతం చేయగలడని ఆ పార్టీలో కొందరంటున్నారు. జనసేన పార్టీలోకి మహిళానాయకురాలు, ఈవినింగ్ క్యాడర్లో ఉన్న నాయకులను చేర్పిస్తున్నట్లు సమాచారం. ఇతర పార్టీలలో ఉన్న నాయకులను జనసేనపార్టీలో చేర్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కలిసి తనకు అవకాశం కల్పించాలని కోరుతానని గరికపాటి చంద్రశేఖర్ అంటున్నారు. గరికపాటి చంద్ర శేఖర్‌కు జనసేన పార్టీ ఇన్చార్జి బాధ్యతలివ్వడం ద్వారా జనసేనపార్టీ బలోపేతం కావడం జరుగుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలువురు రాజకీయ నాయకులు, మేధావులు చర్చించుకుంటున్నారు.



## ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, త్వరితగతిన పూర్తి చేయాలి:కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిస్‌సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీసిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణపనులను ప్రణాళిక భద్దంగా నిర్దిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, క్రిస్‌సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో, తిరుపతి, శ్రీ కాళహస్తి, సూళ్ళూరుపేట, ఆర్డీఓలు రాం మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఏపిఐ.సిడిసి సిత, నాగభూషణం, క్రిస్ సిటీ పిడి అంజనేయులు, ఏపిఐఐసి నెల్లూరు జడ్ఎం ఎల్. శివకుమార్, జాతీయ రహదారుల పిడిలు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ కి సంబంధించి భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి శ్రీసిటీలోని పేస్-1, పేస్-2 సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. అలాగే అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, నేషనల్ హై వే ప్యాకేజ్ 2,3,4 ఎడిబి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, కృష్ణపట్నం పవర్ కార్పోరేషన్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, క్రిస్ సిటీ అధికారి చెన్నకేశవులు, భూసేకరణ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## కాటన్‌మిల్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి-ఎంపీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి కాటన్ మిల్లు ఉద్యోగ సంఘాలనాయకులు, ఉద్యోగులు ఎంపీ గురుమూర్తిని కలిసి తమ సమస్యలను వివరించారు. మిల్లు మూతపడిన తర్వాత తమకు రావాల్సిన జీతాలు, పీఎఫ్, గ్రాట్యూటీ వంటి బకాయిలు ఇంకా చెల్లించక పోవడం వలన తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 1997నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు గ్రాట్యూటీ చెల్లించలేదని, 110మంది శాశ్వత ఉద్యోగులకు గత పదినెలలు జీతాలు చెల్లించక పోవడం తీవ్ర అన్యాయమని ఎంపీకి వివరించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పూర్తి గ్రాట్యూటీ ఇవ్వలేదని, వారికి కేటాయించిన క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. గతంలో తమ పక్షాన నిలబడి ఈ సమస్యలను పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఎంపీ గురుమూర్తికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అప్పటి కేంద్ర జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి ప్రత్యేకంగా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మిల్లు పునరుద్ధరణ కంటే ముందుగా పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరగా, ఆ సమయంలో ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించబడకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను మరోసారి పార్లమెంట్ వేదికగా బలంగా వినిపించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి వారికి హామీ ఇచ్చారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతులకు పెద్దపేట వేస్తూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆదిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిత్తూరు రూరల్ మండలం పాలూరు గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే పొలం బాట పట్టారు. పొలం తోపు గ్రామంలోపర్యటించి రైతులతో ముచ్చటించారు. పొలం గట్లపై నడుస్తూ రైతులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ డబ్బులు వచ్చాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. డబ్బులు అందాయని రైతులు సంతోషంగా సమాధానం చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి పాలన అందిస్తున్నారని, మంచి ప్రభుత్వంలో అందరికీ మంచే జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా...రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. సూపర్ సిక్స్ హామీల ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 3లక్షల వరకు లబ్ది చేకూరిందన్నారు. దేశానికి రైతులే వెన్నెముకలాంటివారని సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినా.. అందరి ఆహార అవసరాలు తీర్చేది రైతులేనన్నారు. అందుకే కూటమి ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. తర్వాత గ్రామంలో తిరిగి "రైతన్నా మీకోసం" కరపత్రాలను, ముఖ్యమంత్రి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ర్యూన్సీ వెంకటేష్ యాదవ్, వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ, హార్టికల్చ ర్ డీడీ మధుసూదన్ రెడ్డి, డీపీఎం వాసు, ఏఎంసీ కార్యదర్శి ఇందుమతి, ఏడీ ఉమ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో వేణుపాల్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, నాయకులు రఘు, మోహన్ రాజ్, శశికర్ బాబు, శ్యామ్, గిరి, తెదేపా మండల, గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మంగళవారం స్థానిక అనంత వీధి కూడలిలో జనసేన నేత,లయన్స్ క్లబ్ అధ్యక్షులు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలను వారి అనుచరులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా తిరుపతి శాసనసభ్యుడు అరణి శ్రీనివాసులు తన నివాసం నందు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల మధ్యలో కేక్‌కట్ చేసి గజమాల, శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో సంఘసేవలో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి.ఆర్.చంద్ర, మస్తాన్, మురుగమ్మ, శేషాద్రి, వెంకటేష్ బాబు, సతీష్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గోపీనాథ్ నాయుడు, సాంబశివారెడ్డి, రామస్వామి, సుబ్బారావు, లయన్స్‌క్లబ్ సభ్యులు జగన్నాథం, బెల్లంకొండ సురేష్, ఆముదాల వెంకటేష్, శేషాద్రి పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్‌కు ప్రతిపాదనలు సిద్ధం: డీఆర్‌ఓ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతోందని డీఆర్‌ఓ కె.మోహన్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాసచివాలయంలోని డిఆర్‌ఓ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్‌ఓ సమావేశం ఏర్పాటు చేశారు. డిఆర్‌ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2026లో భాగంగా పోలింగ్‌స్టేషన్‌ల రేషనలైజేషన్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా వీటిలో 11పోలింగ్ స్టేషన్‌లను పాత భవనాలు, కూలిపోయిన భవనాల నుండి కొత్త భవనాలకు మార్పు చేయగా మరో 68పోలింగ్ స్టేషన్‌ల పేర్ల మార్పు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 మందికి మించి ఉన్న పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో అదనంగా పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటు చేయడం జరిగిందని, భౌగోళిక పరిస్థితులు దృష్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించారు. జిల్లాలో ప్రస్తుతం 15,74,979 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. కేంద్ర ఎన్నికలసంఘం ఆదేశాల మేరకు 2002 ఓటర్లజాబితా ప్రకారంత్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తామన్నారు. అన్ని నియోజకవర్గంలో కలిపి ఫారం-6, క్రింద 65 వినతులు, ఫారం-7, క్రింద 21 వినతులు, ఫారం-8, కింద 76 వినతులు త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత బిఎల్‌ఓలకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని, జిల్లాలో ఎన్‌జిఎస్‌పి పోర్టల్లో 69వినతుల రాగా 68వినతులు పరిష్కరించామని, జిల్లాలోని బిఎల్‌ఓ బుక్ వే కింద 111 వినతులు రాగ 105 వినతులను పరిష్కరించామని, మిగిలిన 6వినతులకు సంబంధించి వివరాలు లభించలేదన్నారు.



# నాయుడుపేటలో ప్రైవేట్ ఆసుపత్రులు దోపిడి

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేటు హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా అనుమతులు లేకుండానే నడుస్తున్న హాస్పిటల్స్‌పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. హాస్పిటళ్లలో వైద్యం 3సూదులు, 6 గోలీలుగా వర్ధిల్లుతోంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిద్ర మత్తును వీడడంలేదని గ్రామీణప్రాంతాల ప్రజలతో పాటు మునిసిపాలిటీ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఏదైనా రోగం వచ్చి ప్రైవేట్ ఆసుపత్రుల మెట్లెక్కితే చాలు.. వాటి యాజమాన్యాలు, వైద్యులబృందాలు కలిసి రోగులను పీల్చి పిప్పిచేస్తున్నాయి. అప్పటికీ ధనదాహం చల్లారక కాసులకోసం వక్రమార్గాలను ఎంచుకుంటున్నాయి.

**నాయుడుపేటలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిన వైనం...** పట్టణంలో వైద్యం పక్కా వ్యాపారంగా మారి పోయింది. ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉన్నప్పటికీ అధిక శాతం మంది రోగులు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం పొందేందుకు మొగ్గు చూపుతుంటారు. ఇదే ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహ కులకు కలిసొస్తున్నది. కొంతమంది వైద్య నిపుణులు ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు ఆస్పత్రులను నడుపుతున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం నాయుడుపేటలో అనుమతి పొందిన ప్రైవేటు ఆస్పత్రులు కొన్ని అయితే మరి కొన్ని అనుమతులు లేకుండా నడుస్తున్నాయి అని ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండానే ఆస్పత్రులు

**రక్తపరీక్షల పేరుతో దోపిడీ...** జ్వరం బాధితులు వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆస్ప త్రులకు అనుబంధంగా ల్యాబ్లు ఏర్పాటు చేసు కోవాలంటే ప్రత్యక్షంగా అనుమతులు పొందాలి. కానీ చాలా ఆస్పత్రులు ఎటువంటి అనుమతులు లేకుండానే ల్యాబ్లు నిర్వహిస్తున్నారు.

**ల్యాబ్లో , అస్పత్రుల్లో కానరాని ఫీజుల పట్టిక...** క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్లలో ఏపరీక్షకు ఎంత ఫీజు తీసుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాల పట్టికను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి. కానీ నాయుడుపేటలో ప్రైవేటు ఆస్పత్రులు, క్లినికల్ ల్యాబ్లో ఎక్కడా ఫీజు వివరాల పట్టికలు కనిపించవు. పైగా ఒక్కో రకం వైద్యానికి ఒక్కో ప్యాకేజీని నిర్ణయించి రోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.

**నిబంధనలు గాలికి...** ఆస్పత్రులను ప్రజలు నివసించే నివాసాలకు దూరంగా, అన్ని హంగులు కలిగిన విశాలమైన భవనాల్లో ఏర్పాటు చేయాలి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే గదులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకు రావడానికి, లేదా ఇతర ఆస్పత్రులకు తరలించడానికి విశాలమైనరోడ్లు కలిగిన చోట వీటిని నిర్మించాలి. అగ్నిప్రమాదాలు జరగకుండా అన్నిరక్షణ ఏర్పాట్లను ఏర్పాటు చేయాలి. ఒకవేళ అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను సకాలంలో, సురక్షితంగా బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు, అలాగే మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శకటం సులువుగా లోపలికి వచ్చే మార్గం, ఆస్పత్రి చుట్టూరా ఖాళీ స్థలం ఉండాలి. కానీ ఇవేవీ లేకుండానే నిర్వ హిస్తున్నారు. రద్దీ ప్రాంతంలో, ప్రధానరోడ్ల పక్కన, కాలనీల్లో 300 చదరపు అడుగుల స్థలం దొరికితే చాలు.. అందులో నాలుగైదు అంతస్థుల భవనం నిర్మించి ఆస్పత్రులను తెరుస్తున్నారు. అద్దెకు దొరికినా సరే లీజు అగ్రిమెంట్ కుదుర్చుకొని ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఆస్పత్రులను ప్రజల ఆవాసాల మధ్య ఏర్పాటు చేస్తుండడంతో దాని చుట్టుపక్కల నివసించే ప్రజలకు లేని రోగాలు అంటుకునే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని ఆసుపత్రులపై, ల్యాబ్లపై, స్కానింగ్ సెంటర్లపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..

# వ్యవసాయానికి పూర్వవైభవం

## పంచసూత్రాలతో రైతన్నా మీకోసం... ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమం తీసుకొచ్చినట్లు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పెద్ద పంజాణి మండలం శివాడి గ్రామంలో మంగళవారం జరిగిన రైతన్న కోసం – ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన



పాల్గొన్నారు. గ్రామంలోని రైతుల ఇండ్లకు వెళ్లి అన్నదాత సుఖీభవ మరియు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై కరపత్రాలను అందించడంతో పాటు రైతుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నదాతల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. రైతన్నా మీకోసం పేరుతో ఈ నెల 29వ తేదీ వరకు రైతులకు వివిధ అంశాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు జరగనున్నాయని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐదు విధానాలతో కార్యాచరణ రూపకల్పన జరిగిందని నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర కల్పన తదితర లక్ష్యాలతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని వివరించారు. వైసీపీ పాలనలో బిందు తుంపర్ల సేద్యంతో పాటు, యాంత్రీకరణ, సూక్ష్మ పోషకాల పంపిణీ తదితర పథకాలన్నింటిని మూలన పెట్టేశారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకంలో రూ.6వేలకు రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీటిని అందించిన ఘనత కూడా తమ ప్రభుత్వానికే దక్కుతుందని, కాబట్టి రైతులు ఏ ప్రభుత్వం మంచి చేసిందో గుర్తించి మద్దతుగా నిలవాల్సిన అవసరముందన్నారు. ఆనాడు ఇజ్రాయిల్ సేద్యన్ని పరిచయం చేసి ఆధునిక వ్యవసాయ పద్ధతులకు శ్రీకారం చుట్టింది,నేడు టెక్నాలజీని అనుసంధానం చేస్తూ కొత్త ఒరవడులు సృష్టిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,సర్పంచ్ లలితమ్మ గిరి, తహసిల్దార్ హనుమంతు, ఎంపీడీఓ బాలాజీ, అగ్రికల్చర్ ఆఫీసర్ హేమలత, కూటమి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆనంద్, చలపతి, మురహరి రెడ్డి, శ్రీరాములు, బాలరాజు, ఎం.నాగరాజు, నందగోపాల్, జ్ఞానేంద్ర, నాగిరెడ్డి, ముబారక్, మురళీ పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## 75 వాహనాలపై ఆర్టీఓ అధికారులు కేసులు నమోదు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మోటర్ వాహన నియమ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి కుర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. మంగళం పరిధిలో మొబైల్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేని వాహనాలను మంగళవారం జిల్లా రవాణా శాఖ అధికారులు ముమ్మరంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో మొబైల్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనం నడిపినవారిని గుర్తించి 45 వాహనాలపై కెమెరా వినియోగించి ఎలక్ట్రానిక్ వాహన తనిఖీ రసీదులు నమోదు చేశారు. 30 ద్విచక్ర వాహనాలపై ప్రత్యక్షంగా కేసులు నమోదు చేసినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి తెలియజేశారు. ఆ వాహనాల నుంచి రెండు లక్షల రూపాయలు జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో ప్రధానంగా మొబైల్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలకు జరిమానాధించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని వానదారులను హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు మోటార్ వాహన నిబంధనలను పాటించాలని సూచించారు. ఇందుకు ప్రత్యేకంగా కెమెరాను వినియోగించి ముమ్మనంగా తనిఖీలు వచ్చేస్తామని చెప్పారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన అధికారులు శ్రీనివాసరావు, అతికా నాజ్, మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

# గంగమ్మ దేవాలయానికి ఆర్యవైశ్యల విరాళం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తాత్యయగుంట గంగమ్మ ఆలయానికి ఆర్యవైశ్య సంఘం ఆరులక్షల వెయ్యిన్ని నూట పదహారు రూపాయలు విరాళం అందించింది. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్ కు చెక్కును ఆర్యవైశ్య సంఘం నేతలు దిండుకుర్తి నరసింహులు అందించారు. అమ్మవారి ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలుకు తమ ఆర్యవైశ్య సంఘం తమ వంతుగా ఆరు లక్షల విరాళం అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. దానగుణంలో ఆర్యవైశ్యులు అందరికన్నా ముందు నిలుస్తారని ఆయన చెప్పారు. గతంలోనూ గంగమ్మ ఆలయం కుంభాభిషేకం సమయంలో శిఖరాన్ని బంగారుతాపడం చేసే అదృష్టం తమ సంఘానికి కలిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. వాసవీ మాత ఆశీస్సులతో గంగమ్మ ఆలయ అభివృద్ధికి తమవంతు సాయం భవిష్యత్ లోనూ అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సుకుమార్, రమేష్, శ్రీరాములు, సురేష్, మధుసూదన్, రామ్మూర్తి, రమేష్, సందీప్, చంద్రశేఖర్, సుష్మ, శేఖర్, శ్రీదేవి, మహేష్ పాల్గొన్నారు.



# క్రీడల్లో దూసుకుపోతున్న ఎస్పీడబ్ల్యూ విద్యార్థులు

## గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు ప్రిన్సిపాల్ ప్రోత్సాహం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు క్రీడా పోటీలు దూసుకుపోతున్నారు. కళాశాలలో సుమారు 80శాతం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే విద్యనభ్యస్తున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో అకడమిక్ విద్యతో పాటు క్రీడలకు పెద్ద పీఠ వేసి ఆసక్తిగల విద్యార్థులు పెద్ద ఎత్తున్న ప్రొత్సహిస్తున్నారు. దీంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైతం విద్యార్థినులు పలు క్రీడలలో తమ సత్తాను చాటుతున్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఎస్వీయూ ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో కళాశాల విద్యార్థులు ఓవరాల్ చాంఫియన్స్ గాను, వ్యక్తిగత విభాగాలలో ప్రథమస్థానంలోని నిలిచి కళాశాలకు గర్వ కారణంగా నిలిచారు. ప్రధానంగా వాలీబాల్, బాస్కెట్ బాల్, వివిధ పరుగు పందాలల్లో సైతం సత్తా చాటి ప్రధమ స్థానంలో నిలిచారు. ప్రతిభ చూపిన వారిలో మూడవ సంవత్సరం బీకాం చదువుతున్న భవ్యశ్రీ, స్వాతి, తనూజ, శిరీష, తృతీయ సంవత్సరం చదువుతున్న హర్షిత ఉన్నారు. వారు మాట్లాడుతూ ఎస్పీడబ్ల్యూ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ ఆధ్వర్యం లో క్రీడలకు పెద్ద పీట వేసి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన తమ లాంటి పేద విద్యార్థులను ప్రొత్సవించడం గర్వంగా ఉందన్నారు. దీంతో పాటు కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ భారతి సహకారం మరువలేదని కొనియాడారు. కళాశాలలో నిపుణులైన పీడీ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడంతోనే తాము ప్రతిభ చూపి చాంపియన్స్‌గా నిలుస్తున్నామని తెలిపారు.







## శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ అభివృద్ధికి సభ్యులు ఆమోదం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణఅధ్యక్షులు విజయకుమార్ సూచనలు మేరకు శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ బ్యాంక్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోలార్ సిస్టంని అమలుకు అజెండాలో పెట్టడం జరిగింది. శ్రీకాళహస్తి టౌన్‌బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాషా, వైస్ చైర్మన్ గోవర్ధన్, డైరెక్టర్లు, దొరబాబు, రాంబాబు, మురళి, అర్ముగం, కవిత అనిల్, బాల్ రెడ్డి ప్రతిపాదన పెట్టారు. టౌన్ బ్యాంక్ సిఈఓ ధనుంజయలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సోలార్ అధికారులు పాల్గొన్నారు.



## స్మశాన వాటిక దారి సమస్యను పరిష్కారం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని అత్తూరు గ్రామ పంచాయతీ మొలగమూడి గ్రామ ప్రజలకు ఇరవై ఏళ్ల స్మశాన వాటిక దారి సమస్యకు పరిష్కారం చూపిన రేణిగుంటమండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం మొలగమూడి గ్రామలో పర్యటించిన స్థానిక ప్రజలతో పాటు దారిని సందర్శించి దారి పరిష్కారం చూపారు. సమస్య పరిష్కారంతో స్థానిక ప్రజలు తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి వీఆర్వో సతీష్ పలువురు రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో సంబోధిని ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి సంబోధన ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి పెట్లూరి హరి ప్రసాద్ బృందంతో పాఠశాల పిల్లలకు ఉచితంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంబోధిని ద్వారా ఎన్నో వేల మందికి బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు చదువుతున్న 200 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లతా, పి.కృష్ణమూర్తి, ఎం.గాయత్రి, సి.మౌనిష, హరికృష్ణ నాయక్, మంజునాథ్, వి.వినయ్ పాల్గొన్నారు.



## మండల అభివృద్ధికి సహకరించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రజాప్రతినిధులను, అధికారులను సమన్వయం చేసుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల ని చవటగుంట సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వెదురుకుప్పం మండల పరిషత్అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ నాగరాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచా యతీల్లోని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసిమెలిసి ముందుకు నడవాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వీఎం.థామస్ నేతృత్వంలో వెదురుకుప్పం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్.పురుషోత్తం, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.




## రైతుల అభివృద్ధి టీడీపీ ధ్యేయం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** రైతుల అభివృద్ధి టిడిపి ద్యేయం అని ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపబడుతున్న రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ రెండో విడత కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే వివిఎం తామస్ ఆదేశాల మేరకు జిఎంఆర్.పురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రెండో విడతగా రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. అనంతరం రైతులకు టిడిపి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని వారి అభివృద్ధి టిడిపి ద్యేయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి ఏవో కుసుమ బూత్ఇంచార్జి నాగయ్య, నరసింహులు గోవర్ధన్ అగ్రికల్చర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## మున్సిపల్ సమావేశం వాయిదా

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ బడ్జెట్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. మంగళవారం ఉదయం 11 గంటలకు జరగవలసిన బడ్జెట్ సమావేశం 12 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించవలసి ఉన్నది. సమావేశం నిర్వహించుటకు తగిన కోరం లేనందున బడ్జెట్ సమావేశం కౌన్సిల్ సాధారణ సమావేశం జరగలేదని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

## కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** గత వైసీపీ ప్రభుత్వంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమాలు చేసి, ఆమరణ నిరాహార దీక్షతోనైనా ఈ రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని అవిశ్రామ కృషి చేయడం జరిగింది. జనసేన పార్టీతో పాటు, తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ కూడా సంఘీభావ దీక్షలు చేసి విరోచితమైన పోరాటం చేయడం జరిగింది. ఎన్నికల సందర్భంలో చంద్రబాబు నాయుడు నారా లోకేష్ నాయుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పకుండా రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. మార్చి 1వ తేదీ 2025వ తేదీ నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని విజ్ఞాపన పత్రం జనసేన పార్టీ తరపున ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఈ రెండు మండలాలకు సంబంధించిన వ్యవహారం జిఏడీలో ఉన్నది. గతంలో రెండు పర్యాయాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మొన్న పలమనేరు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా కూడా జనసేనపార్టీ తరపున రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలపా లని ప్రత్యేక విజ్ఞాపన పత్రం కూడా సమర్పించడం జరిగింది. మేము సానుకూలంగా ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. తప్పకుండా పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు వెదురు కొప్పు కార్వేటినగరం మండలాలని తిరుపతి జిల్లాలో విలీనం చేస్తారని గొప్ప విశ్వాసం మాకుంది. పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు స్పందించి అభివృద్ధికి నోచుకోలేని ఈ రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



## రైతులు అభివృద్ధి ఎన్‌డీఏతోనే సాధ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజవర్గం స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలుతో రైతన్న మీకోసం శ్రీకాళహస్తి మండలం ఎగువు వీధి కార్యక్రమంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కాపుగున్నేరి పిఏసిఎస్ చైర్మన్ బత్తి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు రాచగున్నేరి జగన్నాథనాయుడు, తెలుగుదేశంపార్టీ శ్రీకాళహస్తి రూరల్ మండలం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మండల జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ రెడ్డి, మండల్ కౌసాధికారి శ్రీహరిబాబు, మండల సెక్రెటరీ కందాటి రాఘవరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు. రమేష్, పెనుబాక కృష్ణం నాయుడు, ముఖ్యనాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసిన విజయభాస్కర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా మనుబోలు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమం విచ్చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను నాయుడుపేట బిజెపి సీనియర్ నాయకులు బోల్లకాయలవిజయభాస్కర్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ విజయ్ భాస్కర్‌ను ఏం భాస్కర్ ఎలా ఉన్నావ్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. పట్టణ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో నాయుడుపేట బిజెపి సీనియర్ నాయకులు బోల్ల కాయల విజయ భాస్కర్, బిజెపి సీనియర్ నాయ కులు ఆశ.చెంచు కృష్ణయ్య ఆరూరు సుధాకర్, యనమల అశోక్, తదితరులు పాల్గొన్నారు.





## చక్కెర క్రషింగ్ ప్రారంభం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం నెలవాయి ఎస్ఎన్‌జే సుగర్ ఫ్యాక్టరీలో చక్కెర క్రసింగ్‌ను మంగళవారం ఫ్యాక్టరీ చైర్మన్ జయమురగన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కొరకు రైతుల యొక్క చెరుకులు సరఫరా చెల్లింపుల వివరాలను తెలుసుకోవడానికి రుద్ర అనే యాప్‌ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఫ్యాక్టరీకి చెరుకు ను తరలించడానికి అయ్యే రవాణా ఖర్చులను కంపెనీ భరిస్తుందని తెలిపారు అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎఫ్ఆర్ఎఫ్ ధర 3290గా నిర్ణయించడం అయినదని తెలిపారు దీనిని ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్ కుమార్తె కంపెనీ ఎండి అనిత, రాజేంద్రన్ మదన్ గోపాల్ సిఎఫ్ఓ మాదప్పన్ విపి రాధాకృష్ణ అడ్వైజర్ కే.కృష్ణ హెచ్ఓ డి.గోవిందరాజులు, రైతులు పాల్గొన్నారు.

## ఆషా అధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్యధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ చేతుల మీదుగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యం లో రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేద్రంలో టీ.బి వ్యాధి గ్రస్థులకు నిత్యావసర వస్తువులు, పౌష్టికాహరం కిట్లను పంపిణీ చేశారు. వైద్యధికారి డాక్టర్ బాలకృష్ణనాయక్ మాట్లాడుతా టీబి వ్యాధిగ్రస్థులకు నిత్యావసర వస్తువులు, పౌష్టికహారం కిట్లను ఆషా సంస్థ అందచేయడం అభినందనీయమన్నారు. టీబీ వ్యాధికి భయపడ వలసిన జబ్బు కాదు. సక్రమంగా మందులు వాడితే నయం కాగల జబ్బు అన్నారు. అంతియే కాక మనోధైర్యాన్ని అందించడం ద్వారా వారి రోగాన్ని త్వరగా నయం చేసు కోవచ్చని తెలియజేసారు. ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు మాట్లా డుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక వైద్య శిబిరాలు చేయ డం పల్స్ పోలియో, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కల్పించడం మరి ముఖ్యంగా కరోనా సమయంలో మాస్కులు, పి.పి కిట్లు, పౌష్టికాహారం అందిచడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య విద్యాధికారి డాక్టర్ చక్రపాణి యం.పి.హెచ్.ఎస్ కామరాజు, టీబీ సూపర్వైసర్ సుమశ్రీ లక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రేపు 27న కౌన్సిల్ సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 27న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని, ఈ కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు పాల్గొనాలని చైర్మన్ అలీమ్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతన్నల అన్నదాతల సుఖీభవ

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండలంలోని కేయంపురం పంచాయతీలో రైతన్నల అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్నల అన్నదాత సుఖీభవ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రాజు, క్లస్టర్ రాజేంద్ర రెడ్డి, కో క్లస్టర్ సోముయాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్ద గోపాల్ రాజు, మునికృష్ణ, ధనంజయలు రాజు, మురళీమోహన్, సోమశేఖర్, రాజ, సుమన్, చంగల్‌రాయలు, కుమార్, ముని బాలాజీ, జనసేన పార్టీ సురేష్, విజయ్‌కుమార్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ మండపం వీధి వద్ద



వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించిన నిధులను పుత్తూరు చెందిన విమల్ టెక్స్టైల్స్ మనీ వారి కుటుంబ సభ్యులు ఆలయనిర్మాణానికి భవానిగోపి రూ. 1,00,002 విరాళంగా ఆలయనిర్మాణ కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ పయని రెడ్డి, మోహన్‌కుమారి, ధనశేఖర్‌యాదవ్, దాము కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులు అందడం లేదు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా పౌష్టిక ఆహారానికి సంబంధించిన సరుకులు అందడంలేదని సత్యవేడు మండలంలోని పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు ఆరోపించారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు అందని పరిస్థితిని మండల అంగన్వాడీ కార్యకర్తల



సంఘం నాయకురాలు నిర్మల లేవనెత్తారు. అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సక్రమంగా అందేల చర్యలు తీసుకోవాలన్నారు. అంతే తప్ప సమస్యలు పరిష్కారం కానప్పుడు సమీక్ష సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు అనిల, భువన, గౌరీ, నాగరాజి, భారతి పాల్గొన్నారు.

## చురుగ్గా సాగుతున్న ఎన్జీఓల సభ్యత్వ నమోదు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో ఏపీఎన్జీజీఓ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ



నమోదు కార్యక్రమం చురుగ్గా కొనసాగుతోందని, గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు ఉత్సాహంగా సభ్యులుగా చేరుతున్నారని ఆ సంఘం అధ్యక్షుడు ఆనంద బాబు తెలిపారు. పలమనేరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వనమోదులో ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీతో పాటు పలు శాఖలకు చెందిన పలువురు ఉద్యోగులు ఎన్జీజీవో సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, సంఘ నాయకులు దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు అందేలా చూడాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం విద్యార్థులకు అందించే మౌలిక వసతులను



సక్రమంగా అందే విధంగా ఉపాధ్యాయులు చూడాలని వెదురుకుప్పం ఎంపీడీఓ పురుషోత్తం, ఎంఈఓ దామోదరం కోరారు. మంగళవారం మండలంలోని యనమల మంద మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాల ఆవరణంలో పారిశుధ్యం నిర్వహణ, మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు కల్పించే కనీస వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవారి కళ్యాణోత్సవం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కోనేటి వద్ద వెలిసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు బుధవారం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణనక్షత్రం సందర్భంగా ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## మాస్టర్ ప్లాన్ ఆధారంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టండి : ఎమ్మెల్యే

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో చేపడుతున్న రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా అత్యంత కీలకమైన పలమనేరు రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే పలమనేరు రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి దర్గా సర్కిల్ నుంచి రోడ్డును పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు 100అడుగుల మేర రోడ్డును విస్తరించి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికే నోటీసులు అందించామని, ప్లాన్ ప్రకారం నిర్మించిన నిర్మాణాలకు సంబంధించి సంబంధించిన వారికి సమాచారం ఇచ్చామని, మార్కింగ్ ఇచ్చామని టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. రోడ్డువిస్తరణ పనులు వేగంగా ప్రారంభి



చాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.నరసింహప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## స్త్రీలు ఆత్మధైర్యంతో హింసలను ఎదుర్కోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో టెక్నాలజీ పెరిగినా ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకొచ్చినా మహిళలు హింసకు గురి అవుతున్నారని, మహిళలు ఆత్మధైర్యంతో హింసలను ఎదుర్కోవాలని డాక్టర్ డి. ఉమాదేవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పద్మావతి మహిళావర్సిటీ ఆధ్వర్యంలో బైరాగి పట్టెడ వద్ద ఉన్న ప్రభుత్వ బిసి హాస్టల్లోని కాలేజీ విద్యార్థులకు మహిళ అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ఉమాదేవి హాజరై స్త్రీలపై జరుగుతున్న హింసఘటనలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ పెరిగిన మహిళలపై దాడులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ రాధా రాణి, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్. ఎం. ఇంద్రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్‌పై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి డివిజన్ పరిధిలోని క్లస్టర్ కాంప్లెక్స్ సీఆర్ఎంటీలు (క్లస్టర్ మొబైల్ రిజర్వ్ టీచర్) కోసం సోషల్ ఆడిట్ (పర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ టూల్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సెక్టోరియల్‌అధికారి డాక్టర్ సుధాకర్‌నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న బోధన, పిల్లలు నేర్చుకొనే ప్రక్రియ, వనరుల వినియోగం, విద్యార్థుల హాజరు, అభ్యసనా స్థాయిలు వంటి అంశాలను విద్యార్థులు, తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు కమ్యూనిటీగా కలిసి విశ్లేషించి మెరుగుపరచుకునే వ్యవస్థే సోషల్ ఆడిట్ అని లీప్ యాప్లో ఆరు డొమైన్‌లందు మొత్తం నలభై రెండు అంశాలకు సంబంధించిన వివరణలు పొందుపరచాలన్నారు. పాఠశాలలో పిల్లల అభ్యసనా ఫలితాలను మెరుగుపరచడంలో, విద్యా నాణ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయులతో పాటు సిఆర్ ఎంటిల పాత్ర కీలకమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ నాయక్, ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ అధికారిణి మీనాక్షి, పుష్ప, భువనేశ్వరి, మాస్టర్ ట్రైనర్ ధనపాల్ పాల్గొన్నారు.



## రైతులకు అండగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం : గురవారెడ్డి

**ఏర్పేడు. మేజర్‌న్యూస్:** రైతన్న మీకోసం ఐదు సూత్రాలు కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పేడు మండలం మన్న సముద్రం మేర్లపాక, కందాడు గ్రామాల్లో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, జిల్లా పశు వైద్యాధికారి రవికుమార్, ఏర్పేడు పిఎసిఎస్ అధ్యక్షుడు కందటి మహేష్ రెడ్డి, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మండల ప్రధాన కార్యదర్శి మునియ్య, సీనియర్‌నాయకులు సుధాకర్ రెడ్డి, కేశినేని సుబ్రహ్మణ్యం, సదాశంకర్ నాయుడు, అశ్వద్ధామ తేజ, మనోజ్, శివారెడ్డి, రవీందర్ రెడ్డి, మునీశ్వరయ్య, మునయ్య సత్యం, తులసి రామ్, మండల



అగ్రికల్చర్ ఆఫీసర్ సాగరిక మండల పశు వైద్యాధికారులు మోహనా శిల్పారెడ్డితో పాటు వీఆర్వోలు,స్థానిక సచివాలయం సిబ్బంది వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠాన్ని కాపాడండి సారూ

### రెండు కోట్ల విలువైన గ్రామకంఠం కబ్జా అక్రమ నిర్మాణాలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** గ్రామ కంఠానికి చెందిన భూమిలో కబ్జాకు పాల్పడి అక్రమనిర్మాణాలు చేపట్టడంపై గ్రామస్తులు మంగళ



వారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మండలంలోని అనుపల్లి గ్రామ రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెంబరు 184/4 నందు సుమారు రెండు ఎకరాల 50 సెంట్లు బొప్పరాజు పల్లి జగనన్న కాలనీ అనుపల్లి క్రికెట్ పోటీలకు ఇతర క్రీడల పోటీలకు పంచాయతీలోని యువత వినియోగించుకుంటుండేవారు అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను సైతం ఇదే స్థలంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు నిర్వహించే వారు రెవెన్యూ రికార్డుల ప్రకారంలో పేరండంగుళ్ళు నందు గ్రామకంఠంగా ,అనాధీనంగా నమోదు కాబడి ఉన్నది గతంలో ఈ స్థలంలో అనేకమంది ఆక్రమణలకు పాల్పడినప్పటికీ ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులు అడ్డుకునేవారు అయితే గత కొద్ది రోజులుగా తిరుపతికి చెందిన జవాది సురేష్, జవాది కుమార్‌లు కలసి ఈ స్థలంలో కొంతమేర కబ్జా చేశారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తాసిల్దార్ స్పందించడంలేదని గ్రామస్తులు వాపోయారు. దీంతో కబ్జాదారులు యదేచ్ఛగా రాత్రి యందు జెసిబిలను వినియోగించి చదును చేసి అక్రమంగా రేకుల కట్టడాలను నిర్మించారు. గదుల నిర్మాణం చేపట్టడంతో రెవెన్యూ అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లిన కనీస స్పందనలేదన్నారు ఈ నేపథ్యంలో గదుల నిర్మాణం కొనసాగించడం పట్ల ఆగ్రహించిన గ్రామస్తులు, యువత జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకొని క్రీడలకు, కార్యాలయం ప్రభుత్వ వివిధ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరుతూ అదే విధంగా న్యాయం చేయాలని వారు కోరారు.

# శ్రీవారి ఆలయం నుండి పద్మావతి అమ్మవారికి సారె సమర్పణ

**పసుపు,కుంకుమ, నూతన వస్త్రాలు, అభరణాలు సారెను అమ్మవారికి పంపిన స్వామివారు**

**సారె ఊరేగింపులో పాల్గొన్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, ఈఓ, అదనపు ఈఓ**





**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన మంగళవారం పంచమి తీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారెను సమర్పించారు. ఇందుకోసం ముందుగా శ్రీవారి ఆలయంలో ఉదయం 2.30 నుండి 4.30 గంటల వరకు పరిమళాన్ని(నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత గర్భాలయంలో శ్రీవారి వక్షఃస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం చేపట్టారు. ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణాలతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. ఈ సారెను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగించిన అనంతరం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ ఏడాది పద్మావతి అమ్మవారికి రూ.1.30 కోట్లు విలువైన 1071 గ్రాముల బంగారు కమలముల హారం, 68గ్రాముల వజ్రాల అడ్డిగ ఆభరణా లను తయారు చేయించారు. అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పంచమి తీర్థం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి శ్రీవారి సారె సమర్పించ డం ఆనవాయితీగా వస్తోందన్నారు. సారెతో పాటు ఆభరణాలను కూడా సమర్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, బోర్డు సభ్యులు, తిరుపతి జేఈఓ వీరబ్రహ్మం,సీవీఎస్వో మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.



**పంచమి తీర్థంలో పాల్గొన్న కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు**



# అంగరంగ వైభవంగా శ్రీపద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

మంగళవారం ఉదయం శ్రీ పద్మావతి అమ్మ వారు పల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహ రించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మ వారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీతీర్థ మండపానికి వేంచేపు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరిన సారె ఉదయం 11 గంటలకు తిరుచా నూరు అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అర్చకు లు పంచమి తీర్థ మండపంలో సారెను అమ్మ వారికి సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.



**తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో పంచమీ తీర్థం నాడు 1.50 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం**

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి పంచమితీర్థ మహోత్సవం సందర్భంగా టిటిడి అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో 1.50 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాలు, అల్పాహారం అందించారు. టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు టిటిడి జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం పర్యవేక్షణలో అన్నప్రసాదం విభాగం అధికారులు ప్రతి భక్తుడికి అన్న ప్రసాదాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం 160 కౌంటర్లలో తోళ్లప్ప గార్డెన్స్‌లో 50, జిల్లాపరిషత్ హైస్కూల్ వద్ద 40 శ్రీ అయ్యప్పస్వామివారి ఆలయం వద్ద 50పూడి వద్ద 20 అన్నప్రసాదం కౌంటర్లలో 24వ తేదీ రాత్రి నుండి 25వ తేదీ ఉదయం, మధ్యాహ్నం వరకు కదంబం, చక్కెర పొంగలి, దద్దోజనం పులిహోర ఉదయం ఉప్మా, పొంగలిని విరివిగా అంద జేశారు.

**1.25 లక్షల మందికి బాదంపాలు...** పంచమి తీర్థం సందర్భంగా అన్నప్రసాదాలతో పాటు 1.25లక్షల మందికి బాదంపాలు, లక్ష మందికి బిస్కెట్ ప్యాకెట్లు, 30వేల మందికి మజ్జిగ, 30వేల మందికి సుండలను అందించారు. భక్తులకు అన్నప్రసాదాలను అందించేందు కు 900 మంది శ్రీవారి సేవకులు, 100 ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు 200మంది అన్నప్రసాదం సిబ్బంది 500 మంది ఎఫ్‌ఎంఎస్ సిబ్బంది సేవలు అందించారు.



**1.50 లక్షల తాగునీటి బాటిళ్ల పంపిణీ...** పంచమితీర్థం సందర్భంగా విచ్చేసిన లక్షలాది మంది భక్తులకు టిటిడి ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో దాదాపు 1.50 లక్షల తాగునీటి బాటిళ్లు పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాల్లో రోజుకు 300 మంది, పంచమితీర్థం రోజున 600మంది పారిశుద్ధ్య సిబ్బంది సేవలందించారు. టిటిడి ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**శోభాయమానంగా సిరులతల్లికి స్నపన తిరుమంజనం**

పంచమీ తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు ఉదయం వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. అమ్మవారికి అలంకరించిన కుంకుమపువ్వు, పైనాపిల్, డ్రై ఫ్రూట్స్, రెడ్, ఎల్లో రోజాపెటల్స్, వట్టివేరు, తులసిమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి. పంచమి తీర్థం





సందర్భంగా పంచమి మండపం వద్ద ఒక టన్ను పుష్పాల తో ఏర్పాటు చేసిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో తామర పూలు, రోజాలు, లిల్లీలు తదితర సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్‌తో గార్డెన్ సిబ్బంది అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. మధ్యాహ్నం 12.10 నుండి 12.20గంటల మధ్య పంచమి తీర్థం(చక్రస్నానం) ఘట్టం ఘనంగా జరిగింది. చక్ర త్తాళ్వార్‌తో పాటు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తజనం పద్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు బంగారు తిరుచ్చి వాహనంలో అమ్మవారి ఉత్సవర్లను ఊరేగించనున్నారు. అనంతరం రాత్రి 10 నుండి 11గంటల వరకు శాస్త్రోక్తం గా ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, చంద్రగిరి ఎంఎల్‌ఏ పులివర్తి నాని, పలువురు బోర్డు సభ్యులు ఎన్. సదాశివరావు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నరేష్ కుమార్, ఎం.శాంతారామ్, జానకిదేవి, అనుగోలు రంగశ్రీ, ఎక్స్ అఫిషియో మెంబర్ సి.దివాకర్ రెడ్డి, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్‌వో కే.వి. మురళీకృష్ణ, ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు, సిఈ సత్యనారాయణ, ఎఫ్ ఏ అండ్ సీఏఓ బాలాజీ, డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**నేడు పుష్పయాగం...** నవంబరు 26వ తేదీ బుధవారం ఆలయంలో పుష్పయాగం సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు వైభవంగా జరుగనుంది.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి.. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి మహిళా స్పీకర్ జస్టిస్ పున్నయ్య కుమార్తె కావలి ప్రతిభా భారతి కుమార్తె రాయలసీమ కోడలు కావలి గ్రీష్మ ఎమ్మెల్సీగా ఎన్నికైన తరువాత శ్రీకాళహస్తికి సర్పదోష నివారణ పూజకు కుటుంబ సమేతంగా విచ్చేశారు. పూజలు అనంతరం హోటల్ ఎంజిఎం గ్రాండ్ బస చేసి ఆతిథ్యం స్వీకరించారు. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మాట్లాడుతూ ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ తన భర్త శ్రీనివాస్ అతని తమ్ముడు విష్ణుతో ఆర్ఎంకె ఇంజనీరింగ్ కాలేజ్ చెన్నైలో 2003 నుంచి 2007 వరకు కలిసి చదువుకున్నారని గత 15 సంవత్సరాలు నుండి మాతో అనుబంధం ఉన్నదని మేము ఎప్పుడు వచ్చినా ఎంజీఎం గ్రాండ్‌లో ఆతిథ్యం తీసుకుంటున్నామని నారా లోకేష్ పర్యాటక సమయంలో కూడా ఇక్కడే బస చేసామని తెలియజేస్తూ శ్రీకాళహస్తికి భక్తులు రోజు రోజుకీ అధిక సంఖ్యలో వస్తున్నారని ఇక్కడ ట్రాఫిక్, పార్కింగ్ సమస్య ఉన్నదని దానికి పరిష్కారంగా ఇక్కడ కైలాస గిరులు మీదుగా దక్షిణ రింగు రోడ్డు నిర్మించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌ను తయారు చేసి అందించవలసిందిగా ఎంజీఎం



గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్‌కి సూచించారు. తాను కూడా శాసనమండలిలో చర్చించి ప్రభుత్వ నుంచి త్వరగా అనుమతులు వచ్చే విధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట్ సుధీర్ రెడ్డి తో కలిసి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ దక్షిణ రింగు రోడ్ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశయమని వారి కుమారులు ప్రస్తుత శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో చర్చించి వారి ద్వారా దక్షిణ రింగు రోడ్డు ప్రాజెక్ట్ రిపోర్ట్ ని అందిస్తామని తెలిపారు. కావలి ప్రతిభా భారతి మాట్లాడుతూ స్వార్థం లేనిది ఏదైనా విజయం సాధిస్తుందని తను అతి పిన్న వయసులో 26 సంవత్సరాలకు 1983లో ఎమ్మెల్యేగా, మంత్రిగా చేశానని శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు ఈ విధంగా సేవ చేసే భాగ్యం మాకు వస్తున్నందులకు సంతోషమని తను కూడా దీని మీద శ్రద్ధ చూపి ప్రభుత్వం నుంచి త్వరగా శ్రీకాళహస్తికి కైలాసగిరులు మీదుగా దక్షిణ రింగురోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ తిరుమలలో వసతి గృహాల నిర్మాణానికి స్థలం లేదని కొత్త నిర్మాణాలను నిలిపి వేశారని శ్రీకాళహస్తిలో దక్షిణ రింగురోడ్డు వేస్తే ఇక్కడ అతిథి గృహాలు నిర్మించుటకు ఎందరో భక్తులు ముందుకు వస్తారని కైలాసగిరుల లోపల 1500 వందలు ఎకరాలు చదునైన స్థలం ఉన్నదని అది దేవాలయానికి అతి సమీపాన ఉన్నందువలన ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ సమస్య తీరుతుందని కైలాసగిరిలో దేవస్థానం తరపున పదివేల మంది భక్తులకు వసతి కల్పించవచ్చని తద్వారా స్థానికులకు వెయ్యి మందికి ఉపాధి కలుగుతుందని ఈ రోడ్డు వలన అక్కడ ఉన్న 1500 వందల ఎకరాల విలువ 50 వేల కోట్లకు పెరుగుతుందని తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని కావలి ప్రతిభా భారతి గారికి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి గ్రీష్మ భర్త శ్రీనివాస్ అతని తమ్ముడు విష్ణు, ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొని సుదీర్ఘంగా చర్చించారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో కార్తీక్ నెల రెండవ మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## జింగిలి పాలెం దళితులకు సాగు భూమి పట్టాలు ఇవ్వాలి : సీపీఎం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం జింగిలిపాలెం దళితులు సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో దళితులుతో కలిసి ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండాలు నాటారు. నారాయణపురం రెవెన్యూ, సర్వే నంబర్ 465లో ఉన్న 15 ఎకరాలు ప్రభుత్వ భూమిని 15 సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. దళితులు సాగు పట్టాలివ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. దళితులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు కొందరు స్థానికేతరులకు పట్టాలిచ్చినట్లుగా తెలిసిందన్నారు. రెవెన్యూ అధికారులకు స్థానికేతరులపై ఉన్న ప్రేమ సాగుదారులుపై ఎందుకు లేకుండా పోయిందని ప్రశ్నించారు. స్థానికేతరులకు ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేసి స్థానిక దళితులకు భూమి పంచకుంటే భూపోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, స్థానికులు ఈశ్వర్, మోహన్ కృష్ణ, శంకరయ్య, హరీష్, వెంకట్రామయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి మైనార్టీ సెల్ అధ్యక్షులుకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం హిందూస్తాన్ సిమెంట్స్ అధినేత మాజీ కౌన్సిలర్ జానీ భాషా కుమారులు షేక్ ఇలియాజ్ బాబు, రఫీ, అబ్దుల్ హమీద్ లు శ్రీకాళహస్తి పట్టణం మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ కరీంను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ డి వి నారాయణ, జిలానీ బాషా, బషీర్, అస్మద్, సాజిద్, ముజీబ్, చాంద్ భాయ్, గగన్, ఆరిఫ్, జాకీర్, రహీమ్, అర్షద్, పాండు, రాము, వరుణ్, కృష్ణ, అడ్వకేట్ ప్రభాకర్, అబ్దుల్, లైటింగ్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు డిసెంబర్ 30 నుండి జనవరి 8 వరకు

- మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా దర్శన టోకెన్ల జారీ
- చివరి ఏడు రోజుల్లో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 ద్వారా సర్వదర్శనం మొదటి మూడు రోజుల్లో ఎస్ఈడి, శ్రీవాణి దర్శనాలు రద్దు
- స్థానికులకు ప్రత్యేక అప్లికేషన్ ద్వారా టికెట్ల బుకింగ్ కు అవకాశం
- వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో తిరుపతిలో SSD టోకెన్ల జారీ నిలిపివేత
- ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు
- ఆన్ లైన్ అప్లికేషన్ ద్వారా దాతలకు దర్శన బుకింగ్ కు అవకాశం

తిరుపతిబ్యూరో, మేజర్ న్యూస్



